## 26

# తుఫానుకు పైగా లేచుట

## (7:9-17)

విమానం లేచేటప్పుడు నేను జంకాను. వర్షం కురుస్తుంది. పైన ఆకాశం మేఘమయంగాను, అశుభ సూచకంగాను ఉంది. నేను పట్టుదలగా వర్షపు నీటి సారలు పడిన కిటికీగుండా పారజూస్తూ, ప్రయాణాన్ని ఎందుకు రద్దు చేయలేదా లేక కనీసం ఆలస్యమైనా చేయలేదా అని అనుకుంటూ ఉన్నాను. మేము పైకి ఎగయుచుండగా, టర్బ్యులెన్స్ క్యాబిన్ను కదిలించి వేసింది. ఎయిర్ సిక్‌నెస్ బ్యాగ్ ప్రక్కనుందా లేదా అని చూచాను. పండ్లు అదిరిపోయే ధ్వనులతో కొన్ని నిమిషాలు గడచినమీదట, విమానం చీకటిని దాటి సూర్య వెలుగులో ప్రకాశించింది. క్రింద మేఘాలు పెద్ద దూది రాసులవలె తెల్లగా ఉండి ఆటకాయ చేతులతో చెదరగొట్టినట్టున్నాయి. ఇప్పుడు పయనం సాఫీగా సాగింది. మేము తుఫానుకు పైగా వెళ్లాం.

రాబోయే తుఫానుకొరకు సిద్ధపరచడానికి దేవుని దాసులు ముద్రింపబడినట్టు గత పాఠంలో చూచాం. ఈ పాఠంలో, తుఫాను గడిచిన పిమ్మట దేవుని సముఖంలో చూస్తాం.

7వ అధ్యాయంలోని తొలి దృశ్యంలో, భూమిపైన "శూరత్వం గల సంఘాన్ని"[1] చూచాం; "విజయం పొందిన సంఘాన్ని"[2] చివరిగా, పరలోకంలో[3] చూస్తున్నాం. క్రైస్తవులు తప్పించబడ్డారని మొదటిది చిత్రించింది; రెండవది క్రైస్తవులు బహూకరింపబడినదాన్ని చిత్రించింది. 1నుండి 8 వచనాలవరకు ప్రస్తుతపు కాపుదలలో కేంద్రీకరించింది, 9నుండి 17వరకు కడపటి రక్షణ ఉత్సవాన్ని జరుపుకొంది.

ప్రకటన 7:9–17ను "లేఖనాల్లో యింకా ఎక్కడైనా కన్పించే పరలోకపు స్థితి యొక్క బహుగా హెచ్చింపబడిన చిత్రాల్లో ఒకటియని" Robert Mounce పిలిచాడు.[4] "హింసింపబడినవారి ఆశ్రయం, భక్తి సమర్పణగలవారి సంతోషం, విమోచింపబడినవారందరి గమ్యమని" Merrill C. Tenney వ్రాశాడు.[5] మొదటి శతాబ్దంలో మరణాన్ని ఎదుర్కొనే వారిని ఆదరించడానికి ఈ వచనాలు వ్రాయబడ్డాయి – ఆ ఆదరణను నేడు కూడా యిస్తున్నాయి.

### దృశ్యం (7:9-12, 14)

**కూడిన గుంపును గుర్తించుట (9, 11, 14 వచనాలు)**

విమోచింపబడినవారు సింహాసనము చుట్టు నిలిచిన చిత్రంతో ఈ భాగం ఆరంభమౌతుంది: "అటు తరువాత నేను చూడగా, ఇదిగో, ప్రతి జనములోనుండియు,

ప్రతి వంశములోనుండియు ప్రజలోనుండియు, ఆయా భాషలు మాటలాడువారిలో నుండియు వచ్చి, యెవడును లెక్కింపజాలని[6] యొక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారై, ఖర్జూరపు మట్టలు చేతపట్టుకొని సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను నిలువబడి" (9 వ.).

"దేవదూతలందరును సింహాసనము చుట్టును పెద్దల చుట్టును ఆ నాలుగు జీవుల చుట్టును నిలువబడియుండిరి" అని 11ఎ వచనం అంటుంది. 4వ అధ్యాయంలో పరిచయం చేయబడిన సింహాసనపు దృశ్యమే యిది. (పేజీ 71 చూడు.)

ఈ భాగంలో నిండు దర్శనానికి వచ్చాం:[7] 4వ అధ్యాయంలో సింహాసనంతో ఆరంభించి, పెద్దలను, తరువాత జీవులను చేర్చాం. 5వ అధ్యాయంలో గొఱ్ఱెపిల్లయు దూతలును దృశ్యంలో చేరారు. ఇప్పుడు, 7వ అధ్యాయంలో, లెక్కింప శక్యము కాని సమూహపు గుంపును సింహాసనము చుట్టు చూస్తున్నాం. (పేజీ 185 చూడు.)

ఆ జనసమూహం ఎవరు? నా మనస్సు 1956 వసంత కాలానికి వెళ్లుతుంది. Abilene Christian College (now University)లో Frank Pack ప్రకటన క్లాసులో నేనున్నాను. ఒకరోజు, తరువాత క్లాసు పిరియడ్‌లో నన్ను నింపుమని బ్రదర్ Pack అడిగాడు (అంటే, నన్ను క్లాసు తీసికోమన్నాడు). నాకు యివ్వబడిన ఎసైన్‌మెంట్ ప్రకటన 7:9–11ను ఉపదేశించమని. నేను ఆ క్లాసు ఉపదేశించినప్పుడు, ఆ జన సమూహము ప్రాథమికంగా 1–8[8] వచనాల్లో ఉన్న 144,000 మందియేనని నేను చెప్పాను. మా క్లాస్‌మేట్స్‌లో కొందరు బలంగా నాతో తమ అసమ్మతిని తెలపడానికి వెనుకాడలేదు. తరువాత క్లాసు పిరియడ్ ఆరంభంలో, వారు దాని గూర్చి బ్రదర్ Packను అడిగారు. అతడు నా తీర్మానంతో ఏకీభవించాడు కాని విద్యార్థులను సంతృప్తిపరచడానికి నేను కవర్ చేసిన ఆ వచనాలను తిరిగి ఆయన వల్లించాడు. నాకు జ్ఞాపకమున్నంతవరకు, మరల ఎప్పుడు ఆ సెమిస్టర్‌లో గైరు హాజరు కాలేదు.

నేను నలభై సంవత్సరాల క్రిందట చేరుకున్న తీర్మానాన్ని నేటికిని నమ్ముతున్నాను – రెండు గుంపులు ప్రాథమికంగా ఒక్కటే. వ్యాఖ్యానకర్తలలో అనేకులు నాతో ఏకీభవిస్తారు. రెండు గ్రూపుల మధ్య ఉన్నట్టు కన్పించే తేడాను సూచించేవారిలో:

(1) ఒక గుంపు యూదులు రెండవ గుంపు అన్యజనులని కొందరు నిర్బంధిస్తారు. ఏదియెలాగున్నా, గత పాఠంలో, 144,000 మంది ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలని – సంఘమని – రక్షింపబడినవారికందరికి సింబాలిక్ అని నొక్కి చెప్పాం. ఈ పాఠం కొరకైన లేఖనంలో, "ప్రతి జనములోనుండి" విమోచింపబడినవారితో కూడిందని మనం చెప్పబడ్డాం (9 వ.) – యూదులు తప్ప ప్రతి జనము కాదు. రెండు గుంపుల్లో, యూదులు గాని అన్య జనులు గాని రక్షింపబడినవారితో కూడినవారైయున్నారు.

(2) మొదటి గుంపు లెక్కింపబడ్డారని, రెండవ గుంపు లెక్కింపబడలేదనేది ప్రాముఖ్యమైనట్టు కొందరు తలంచుతారు. అయినా, గమనించు, యోహాను చూచింది రెండు పెద్ద సమూహాలు. అతడు మొదటి గుంపును *లెక్కింపలేదు*, అతనికి సంఖ్య చెప్పబడింది. (మిచ్చిగాన్ విశ్వవిద్యాలయపు స్టేడియంలో కాలు బంతి ఆటకు నా సహోదరుడు కాయ్ నన్ను తోడుకొనిపోయాడు. చూడ వచ్చినవారిని లెక్కించడం నాకు

అసాధ్యమనిపించింది, 100,000 కంటె ఎక్కువ మంది హాజరయ్యారని చెప్పబడింది.) 144,000 అని 7:4లో ఉన్న సంఖ్య అక్షరార్థం కాదనుకో, అది సింబాలిక్. జన సమూహపు మొత్తం ప్రస్తావించబడింది. రెండవది ప్రస్తావించలేదనే వాస్తవం. రెండును ప్రాథమికంగా ఒకే జనమనే తీర్మానానికి సమస్యను సృష్టించదు.[9]

7వ అధ్యాయంలోని రెండు దృశ్యాలను నేను యిలా కలుపుతాను: నాశనపు వాయువులు విడిచి పెట్టబడినప్పుడు వారిని కాపాడడానికి క్రైస్తవులు ముద్రింపబడ్డారని 1నుండి 8 వచనాలు తెలుపుతున్నాయి. ఆ 144,000 మంది సంఘ సభ్యులందరికి – గతము, ప్రస్తుతము, భవిష్యత్తులోనివారికి – ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతి క్రైస్తవుడు ముద్రింపబడినవాడై కాపాడబడతాడు. ఆ పరిస్థితి ఒక ప్రశ్నను రేపుతుంది: దేవుని కాపుదల చాలినదేనా; అది ఎఫెక్టివ్‌గా ఉంటుందా? 9నుండి 17 వచనాలు ఆ ప్రశ్నకు జవాబిస్తాయి: ఆ సమూహము "మహా శ్రమలనుండి వచ్చినవారు" (14 వ.). నాశనము చేయు వాయువులచే ముద్రింపబడినవారు లయపరచబడలేదు, కాని దేవుని సముఖంలో ఉన్న క్షేమకరమైన భద్రమైన చోటికి చేరుకున్నారు! యుద్ధానికి ముందు 144,000 మంది దేవుని ప్రజలకు ప్రాతినిధ్యంగా ఉన్నారు, జయించి, గెలుచుకొన్న యుద్ధానంతరం మహా విస్తారమైన జనసమూహం దేవుని ప్రజలకు ప్రాతినిధ్యంగా ఉంది.[10]

ఆది క్రైస్తవులు 7వ అధ్యాయాన్ని చదివినప్పుడు, వారికి అది ఏమి చెప్పిందంటే, "నీవు రోమును ఎదుర్కొనేటప్పుడు, దేవుడు మీతో కూడ ఉండి మిమ్మును కాపాడతాడు. ఒకవేళ రోము మిమ్మును చంపితే, కలిగే ఒక పర్యవసానమేమంటే, ప్రభువుతో కూడ ఉండడానికి మీరు తండ్రి యింటికి వెళ్లతారు!" నీవు నేను ఈ భాగాన్ని చదివినప్పుడు, జీవితం ఏలాటి సమస్యలను తెచ్చిపెట్టినా, రేపు ప్రకాశవంతమైన దినమై ఉంటుందని అది వాగ్దానం చేస్తుంది!

**లేఖనాన్ని పరీక్షించుదాం (9–12 వచనాలు)**

పైన చెప్పబడిన సమాచారాన్ని మనస్సులో ఉంచుకొని వచనం తరువాత వచనాన్ని చూద్దాం:

"యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహమును" యోహాను చూచాడు (9బి వ.). అబ్రాహాము యొక్క సంతతిని ఆకాశ నక్షత్రములవలెను భూమిమీదనుండు రేణువులవలెను, లెక్కింపలేని సముద్రపు ఇసుకవలెను విస్తరింపజేస్తానని దేవుడు మాట యిచ్చాడు (ఆదికాండం 13:16; 15:5; 32:12). క్రైస్తవులు అబ్రాహాముకు ఆత్మ సంబంధమైన సంతతియై ఉన్నందున (రోమా 4:11; గలతీయులకు 3:29), వర్ణన ప్రత్యేకించి తగినదై ఉంది.

గొప్ప సమూహము "ప్రతి జనములో నుండియు ప్రతి వంశములోనుండియు, ప్రజలలోనుండియు, ఆయా భాషలు మాటలాడువారిలోనుండియు వచ్చినవారు" (9ఎ వ.). ముందుగా, "నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడువారి లోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులను కొనినట్లు" గొఱ్ఱెపిల్ల స్తుతించబడ్డారు (5:9బి).[11] ఈ రక్షింపబడినవారు ప్రతి దేశీయ పూర్వ

చరిత్రనుండి వచ్చినవారు. పెద్ద మెట్రో పాలిటన్ పట్టణపు బిజీగా ఉండే వీధి మూలలో నిలబడి ఆయా జాతుల గుంపులను చూస్తుంటే, యోహాను చూచిన దాని క్షణిక దర్శనం నీకు కలుగుతుంది.

అది "యొక గొప్ప సమూహము" అని గమనించు (AB). "జీవమునకు పోవు మార్గము" యిరుకు మార్గమని దాన్ని కనుగొనువారు "కొందరే" అని ప్రభువు నొక్కి చెప్పారు (మత్తయి 7:14) – అయితే, "కొందరు" అనేది సంబంధంగల పదం. ప్రభువు మినహా యించినవారి నెవరిని రక్షింపబడినవారిలో చేర్చడం తప్పు. అయితే ప్రభువు చేర్చినవారిలో ఎవరిని మినహాయించడం కూడ తప్పే ఔతుంది. ప్రాచీన వ్యంగ్యపు ముక్క ఒకటి యిలాటిదిగా ముగుస్తుంది: "నీవు నేను మాత్రమే పరలోకం వెళ్లుతున్నాం … కొన్నిసార్లు నేను నిన్ను గూర్చి ఆశ్చర్యపోతా."

"ఏలీయా కాంప్లెక్స్ను" మనం వదులుకోవాలి: "నేనొక్కడినే మిగిలిపోయాను" (1 రాజులు 19:10, 14). మనం అలా ఫీలైనప్పుడు, "బయలుకు మోకాళ్లూనని 7,000 మంది ఇశ్రాయేలీయులు మనకు గుర్తుకు రావాలి" (1 రాజులు 19:18). లేదా, ప్రకటన 7 యొక్క పదజాలాన్ని ఉపయోగించితే, "యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము …" (9బి వ.), యింకను ప్రభువునకు నమ్మకమైనవారున్నారు!

నేను ఆనందిస్తున్నా, నీవును ఆనందించుట లేదా? పరలోకం "ghost town"[12] అయ్యుండడం, దాని వీధులు నిర్మానుష్యమై ఉండడం, దాని భవనాలు ఖాళీగా ఉండడం బాగుండదు కదూ? జనులతో నింపబడి సజీవమైయున్న మెట్రో పాలిస్గా అది ఉంటుందని ప్రకటన మనకు అభయమిస్తుంది – పట్టణము వెలుగుమయమై, పనితో సందడిగా ఉండే, ఆనంద గానాలతో నింపబడినదై ఉంటుంది!

"సింహాసనము ఎదుటను, గొఱ్ఱెపిల్ల యెదుటను ఆ మహా సమూహము నిలిచియున్నట్టు" యోహాను రికార్డు చేశాడు (9సి వ.). "నీ ముందర ఎల్లప్పుడును నిలిచి నీ జ్ఞాన వచనములను వినుచుండు నీ సేవకులును భాగ్యవంతులు" అని షేబ దేశపు రాణి సొలొమోనుతో చెప్పింది (1 రాజులు 10:8బి). ఆలాటప్పుడు, దేవుని యెదుటను, క్రీస్తు ప్రభువు ఎదుటను నిలుచుండు జనులు ఎంత ధన్యులైయుంటారో!

దేవుని సముఖంలో నిలిచినవారు "తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారు" (9డి వ.). జయించినవారికి తెల్లని వస్త్రములు వాగ్దానం చేయబడ్డాయి (3:4, 5; 3:18 కూడ చూడు). "పరలోక సింహాసనపు గది యొక్క 'కోర్టు డ్రస్సే' " ఈ తెల్లని వస్త్రములు.[13]

"ఖర్జూరపుమట్టలు చేతపట్టుకొని యున్నారు" (9ఇ వ.). ఖర్జూరపుమట్టల సింబాలిజాన్ని మొదటిసారిగా ఎదుర్కొంటున్నాం. యూదుల మనస్సుకు, ఖర్జూరపుమట్టలు విజయమును, ఆనందమును సూచిస్తాయి. ఖర్జూరపుమట్టలు పర్ణశాలల పండుగలో ఉపయోగిస్తారు. అది వారి జాతీయ ఉత్సవ సమయం (లేవీయకాండము 23:34, 40; జెకర్యా 14:16 కూడ చూడు). "Judas Maccabaeus కాలంలో ఆరంభమై [ఖర్జూరపు మట్టలు] యూదుల పండుగలలో రాజ ఠీవిగా ఎదురు చూచేదానికి గురుతై ఉన్నాయి."[14] జయోత్సవముతో యేసు యెరూషలేములో ప్రవేశించినప్పుడు, జనులు "ఖర్జూరపు మట్టలు పట్టుకొని ఆయనను ఎదుర్కొనబోయి – జయము, **ప్రభువు** పేరట వచ్చుచున్న ఇశ్రాయేలు

రాజు స్తుతింపబడునుగాక అని కేకలువేసిరి" (యోహాను 12:13).

ప్రకటన 7లో, ఖర్జూరపుమట్టలు పట్టుకొన్నవారు ఆనందిస్తున్నారు: "–సింహాసనాసీనుడైన మా దేవునికిని గొఱ్ఱెపిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి" (10 వ.). "Salvation to our God" అంటే దేవుడు రక్షణకు మూలమై యున్నాడని అర్థం. "Salvation *belongs* to our God" అని RSV అంది.

ఈ లేఖనంలో, "రక్షణ" పరలోకములో నిత్య జీవము యొక్క చివరి స్థితిని సూచిస్తుంది. "రక్షణ" గత పాపములనుండి రక్షణను సూచిస్తుంది (మార్కు 16:16), దేవుని నమ్మకమైన పిల్లలు అనుభవిస్తూ ఉన్న రక్షణను అది సూచింపవచ్చు (2 కొరింథీయులకు 2:15; 1 యోహాను 1:7 చూడు), లేక (ఈ భాగంలో ఉన్నట్టు) నిత్య రక్షణను సూచించవచ్చు. "కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగానున్న రక్షణ" అని పేతురు సూచించాడు (1 పేతురు 1:5బి).

"రక్షణ" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం సంపూర్ణ శుద్ధునిగా చేయుట, స్వస్థపరచబడుట, చివరిగా క్షేమంగా ఉండుటయను భావాన్ని కలిగియుంటుంది. ఈ మాటను NEB "విజయము" అని తర్జుమా చేస్తుంది. విమోచింపబడినవారు పాపముపై జయము పొందినవారు; శోధనల మీద జయము పొందినవారు, తమ శత్రువుల మీద జయము పొందినవారు – గనుక వారు దేవుని స్తుతించారు!

వెంటనే, ఆ సింహాసనము చుట్టునున్నవారు ఆ స్తుతితో చేరిక అయ్యారు: "మారుమనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతల యెదుట సంతోషము కలిగినట్టయితే ([లూకా] 15:10), విమోచింపబడినవారందరు తమ దేవుని ఎదుట నిలిచినప్పుడు నమ్మశక్యము కాని ఎంతటి మహదానందముతో ఆయనను పూజించుతారో గదా!"[15]

> దేవదూతలందరును సింహాసనముచుట్టును పెద్దలచుట్టును ఆ నాలుగు జీవుల చుట్టును నిలువబడియుండిరి. వారు సింహాసనము ఎదుట సాష్టాంగపడి–ఆమేన్;[16] యుగ యుగములవరకు మా దేవునికి స్తోత్రమును మహిమయు జ్ఞానమును కృతజ్ఞతాస్తుతియు ఘనతయు శక్తియు బలమును[17] కలుగును గాకని చెప్పుచు దేవునికి నమస్కారము చేసిరి; ఆమేన్ (11, 12 వచనాలు).

### శాస్త్ర పారిభాషక పదాలను వివరించుట

స్తుతి, వస్త్రాలు, ఖర్జూరపుమట్టలు, 7:9–12లోని మిగతా వివరాలు – పర్ణశాలల పండుగ అనే – "యూదుల పండుగ[18] అంతటితో మహా ఆనంద దాయకమైన పండుగ" యొక్క రూప చిత్రాన్ని సూచిస్తున్నట్టు గమనించేలా వ్యాఖ్యానకర్తలను ప్రేరేపించాయి. యూదులు ఐగుప్తునుండి కనానుకు వెళ్లిన ప్రయాణాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుంది, మరియు కోత కాలపు ముగింపును సూచిస్తుంది. ప్రకటన 7:9–12లో, ఆ పండుగకు సమాంతరంగా ఉన్న కొన్ని వివరాలను యింతకు ముందుగానే ప్రస్తావించాం.

వస్త్రాలు. పర్ణశాలల పండుగ సమయంలో, జనులు పండుగ దుస్తులను ధరించినవారై దేవునికి (స్తుతి) పాడేవారు, ప్రార్థించేవారు.

ఖర్జూరపు మట్టలు. యూదులు యిలా ఆజ్ఞాపించబడ్డారు: "మొదటి దినమున

మీరు దబ్బపండ్లను ఈతమట్టలను గొంజి చెట్ల కొమ్మలను కాలువలయొద్దనుండు నిరవంజి చెట్లను పట్టుకొని యేడు దినములు మీ దేవుడైన యెహోవా సన్నిధిని ఉత్సహించు చుండవలెను" (లేవీయకాండము 23:40). ఉత్సవ కాలమంతటిలో ఈతమట్టలు ఉపయోగించబడ్డాయి.

స్తుతులు. అరణ్య ప్రయాణమంతటిలో గుండా తన ప్రజలను ఆయన క్షేమంగా తెచ్చినందుకు దేవుడు ఘనపరచబడ్డాడు.

7:13–17, మిగిలిన ఈ భాగం సాధ్యమయ్యే యితర పోలికలను కలిగియుంది:

పర్ణశాలలు (లేక బూత్స్). అరణ్య ప్రయాణ కాలాన్ని జ్ఞాపకం చేసికొనడానికి ఈ పండుగ కాలంలో యూదులు తాత్కాలికమైన ఏర్పాట్లలో నివసించేవారు. ఎవరికి నిలువను నీడగాని, ఆహార వస్తువులు గాని లేకుంటుందో, వారిని యితరులు తమ నివాసంలోనికి ఆహ్వానిస్తారు. అలాగే, దేవుడు "తానే తన గుడారము వారిమీద కప్పును" (15 వ.). అలా, విమోచింపబడినవారు దేవునిచే ఆకలి దప్పులు తీర్చబడతారు (16 వ.).

*నీళ్ల యొద్దకు నడిపించబడడం.* ఆ పండుగ యొక్క చివరి దినాన్ని "ఆ పండుగలోని మహా దినమందు" అని అంటారు (యోహాను 7:2, 37). ఆ దినమున, ఉల్లాసముతో కూడిన ఆరాధకులు యాజకుని సిలోయమను కోనేటి యొద్దకు వెంబడిస్తారు. అక్కడ జరిగే వేడుకలలో ఉపయోగించడానికి గాను అతడు అక్కడనుండి నీళ్లు తెస్తాడు. అలాగుననే, గొఱ్ఱెపిల్ల వారికి కాపరియై, "జీవజలముల బుగ్గలయొద్దకు వారిని నడిపించును" (ప్రకటన 7:17).[19]

ఇందులోని ఎక్కువ రూప చిత్రం నిశ్చయంగా పర్ణశాలల పండుగనుండి వచ్చినట్టు కన్పిస్తుంది. అది అలా వచ్చినా, రాకున్నా, 7:9–17 ఉల్లసించు ఆరాధకులను అది చిత్రిస్తుంది. వారు "మహా శ్రమల గుండా వచ్చినవారు," కాని ఘోరంగా అలసిపోలేదు సరిగదా, యుద్ధంవలన చితికిపోలేదు. వారు మహా ఉత్సాహంగా ఉన్నారు, బహుగా ఆనందించుతూ, విజయోత్సవంతో ఉన్నారు!

## ప్రాధాన్యత (7:13-17)

నమ్మకమైనవారు పరలోకంలో ఎంత ధన్యులో నిజంగా మనం అభినందించాలనే నిశ్చయతతో, ప్రశ్న – జవాబుల సమయాన్ని ప్రభువు యోహానుచే దాఖలు చేయించారు.[20] "పెద్దలలో ఒకడు[21] – తెల్లని వస్త్రములు ధరించుకొనియున్న వీరెవరు? ఎక్కడనుండి వచ్చిరని నన్ను అడిగెను"[22] (13 వ.).

> కన్నుల మీద నీడ పడేలా చేసికొని దీర్ఘదర్శి చూచాడు, కాని తెల్లని వస్త్రములు ధరించుకున్నవారిని అతడు గుర్తించలేకపోయాడు. ఆలాటిదాన్ని అతడు ఎన్నడూ చూడలేదు. విలాపము యొక్క నలుపుతో అతడు పరిచయం కలిగియున్నాడు, పాపపు ఎరుపు అతనికి తెలుసు, రాజరికపు ఊదారంగునతడెరుగు; అతడు బంగారు వెండి అల్లికను, గొప్ప రూపంలో మరువబడిన పామర జనంనుండి ప్రత్యేకించుకున్న ఆభరణముల అలంకారంతో అతడు పరిచయం కలిగియున్నాడు; కాని యిక్కడి వ్యత్యాసంలో క్రొత్త గురుతు ఉంది, బహుగా పవిత్రమైన తెలుపు వస్త్రం, భూమిమీద ఎన్నడూ కన్పించని పరలోక క్రమపు గురుతు.[23]

ఆ జనులెవరో తాను ఎరుగని సంగతిని యోహాను వ్యక్తపరచి, సమాచారం కొరకు వాంఛించాడు: "అయ్యా,[24] నీకే తెలియుననగా" (14ఎ వ.).

నిత్య రక్షణ పొందినవారు అనుభవించే ఆశీర్వాదములను విస్తారంగా గ్రహింపగల వర్ణన పెద్ద యొక్క జవాబులో యివ్వబడింది.

**చావక నిలిచియున్నదాని ఆశీర్వాదం (14బి వ.)**

"తెల్లని వస్త్రములు ధరించుకొనియున్న వీరు ... ఎక్కడనుండి వచ్చిరి?" అని పెద్దలలో ఒకడు అడిగాడు. ఆ పెద్ద తన సొంత ప్రశ్నకు తానే జవాబిస్తున్నాడు: "వీరు మహా శ్రమనుండి[25] వచ్చినవారు ..." (14బి వ.).

ఇక్కడ ఆగి, "మహా శ్రమ" అనే ప్రయోగాన్ని నొక్కి పలుకుతాను. కొందరు ఊహించుతున్నట్టు యిది రెండవ రాకడను వెంబడించు ఏడు సంవత్సరాల కాలం కాదు.[26] వేలకొలది సంవత్సరాల తరువాత అనే భావన యోహాను దినాల్లో మహా శ్రమలనుండి వచ్చిన క్రైస్తవులకు ఏ ఆదరణయు కలిగించదు. ఆరంభ శతాబ్దాలలో ఉన్న క్రైస్తవులు (సంఘం) "మహా శ్రమలనుండి వచ్చినవారు" అని చదివినప్పుడు, వారు అనుభవిస్తున్న శ్రమలు, బాధలు అని వారికి అర్థమైయుంటుంది.

మన స్టడీస్‌లో, త్వరలోనే భయంకరమైన పరీక్ష కాలం రానున్నట్టు ప్రకటన గ్రంథంలో చూచాం. "ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవు చున్నాడు" అని స్ముర్న సంఘానికి చెప్పబడింది (2:10బి). "లోకమంతటిమీదికి రాబోవు శోధన కాలము" అని ఫిలదెల్ఫియ సంఘం చెప్పబడింది (3:10బి). ఎర్రని గుఱ్ఱము మీద కూర్చున్నవానికి "భూలోకములో సమాధానము లేకుండ చేయుటకు" అధికార మియ్యబడింది (6:4బి). "వారివలెనే చంపబడబోవువారి సహ దాసుల యొక్కయు సహోదరుల యొక్కయు" లెక్క పూర్తి కావాలని హతసాక్షులు చెప్పబడ్డారు (6:11). సందర్భంలో, "మహా శ్రమలు" అనేది రోమా ప్రభుత్వంచే హింస పెట్టబడుతున్న క్రైస్తవులను యిది సూచించుచుండవచ్చు.

ఈ లేఖన భాగం భద్రపరచబడియుంది, ఎందుకంటె అది యింకను మనకు సందేశం కలిగియుంది: ప్రతి తరములోను, వారి కాలానికి స్థలానికి సంబంధించిన శ్రమలు, హింసలలో దేవుడు తన ప్రజలను కాపాడతాడు. "శ్రమలు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి అర్థం "ఒత్తు లేక నొక్కు" అని; గోధుమలను గాని యవలను గాని మెత్తని పిండిగా రుబ్బడం లేక విసరడం.

> కదలకయుండు దిమ్మపై అదిమి తిరిగే దిమ్మ మధ్య జరిగే విసరడం ఏలాటి పటమై యుంటుంది! అది క్రైస్తవ జీవితానికి వర్తింపజేసినప్పుడు, దీనికి అర్థం – ఏ యితరమైన దానిని అంగీకరింపని అధికారానికి లోబడాలనే డిమాండ్స్‌కును, రాజీపడే లోకపు సవ్వాలులకును మధ్య క్రైస్తవుడు విసరబడతాడు.[27]

"లోకములో మీకు శ్రమ కలుగును" అని ప్రభువు తన శిష్యులైనవారికి నొక్కి చెప్పారు (యోహాను 16:33బి). "అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని

రాజ్యములో ప్రవేశింపవలెనని" నూతన క్రైస్తవులను పౌలు హెచ్చరించాడు (అపొస్తలుల కార్యములు 14:22బి). "మహా శ్రమలు" "దేవుని ప్రజల యొక్క భూ సంబంధమైన అనుభవం – దేవుని ప్రజలందరు" అనుభవించేవిగా Edward McDowell ముగించాడు.[28] పతనమైన లోకం నడుమ విశ్వాస జీవితాన్ని జీవించ ప్రయత్నించే ప్రతి ఒక్కరు సాధారణంగా శ్రమ అనుభవిస్తారని బైబిలు స్పష్టంగా చెప్పుతుంది (కొలస్సీ. 1:24; 2 తిమోతి 3:1–5).

ఈ లేఖన భాగం యొక్క పాయింటును పోగొట్టుకునేంతగా శ్రమ అనేదాన్ని గుర్తించే ప్రయత్నంలో మనం మునిగిపోకూడదు; పరలోకంలోని పరిశుద్ధులు చావక అట్లే ఉన్నారు. అది ఎంత భయంకరమైనదైనా, ఎన్నడూ నిరంతరం కొనసాగదు. ప్రభువునకు నమ్మకంగా నిలిచిపో, నీవు కూడ నీ వ్యక్తిగతమైన శ్రమలో చావక బ్రదికియుంటావు.

**రక్షణ యొక్క ధన్యత (14సి వ.)**

ఆ సమూహము ధరించిన తెల్లని వస్త్రముల ప్రాధాన్యతను ఆ పెద్ద వివరించాడు: "గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి" (14సి వ.).

"రక్తములో ఉదుకుకొను" అనే ప్రయోగం మనలో కొందరికి ఎంత బాగా తెలుసునంటే, స్పష్టమైన అలంకారాన్ని పోగొట్టుకుంటాం. పాప జీవితాన్ని పోలిన వస్త్రాలతో పోల్చడం మామూలు ఉద్దేశమే (యెషయా 64:6; జెకర్యా 3:3–5), అయితే ప్రకటన 7:14లో, మలిన వస్త్రాలు ఎర్రని రక్తములో ఉదుకబడి తెలుపు చేయబడ్డాయి. "యేసు అను ఒక్కనియందు ఎలాటి రసాయనశాస్త్రి మరియు చిత్రకారుడున్నారు! మృతమైన నలుపులోనుండి స్వచ్ఛమైన తెలుపును కొని తెచ్చుటకు ప్రకాశవంతమైన ఎరుపును ఉపయోగించుతారు"[29] అని S. D. Gordon వ్రాశాడు.

సింహాసనము చుట్టునున్నవారు శుద్ధీకరించబడడంలో ఏమియు చేయనివారుగా ఉండలేదు: వారు తమ "వస్త్రాలను ఉదుకుకొన్నారు"; వారు "రక్తములో వాటిని తెలుపు చేసుకున్నారు."[30] సువార్తికుడైన అననీయ సౌలుకు యిలా తెలిపాడు, "లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి, బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుము" (అపొస్తలుల కార్యములు 22:16బి). మారుమనస్సు పొందిన విశ్వాసిగా, నీటి బాప్తిస్మమందు ముంచడం పొందినప్పుడు, మన పాపములు కడిగివేయబడి, గొఱ్ఱెపిల్ల రక్తములో శుద్ధీకరించబడతాయి. అప్పుడు, క్రైస్తవులుగా, దేవుని వాక్యపు వెలుగులో మనం నడుస్తున్నట్టయితే (కీర్తనలు 119:105), ఆ రక్తము మన పాపములనుండి మనలను శుద్ధీకరిస్తుంది (1 యోహాను 1:7). "నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము కొరకు" దేవునికి స్తోత్రము (1 పేతురు 1:19)!

**సేవ యొక్క ధన్యత (15ఎ వ.)**

తరువాత, ఆ పెద్ద యిలా అన్నాడు, "అందువలన వారు దేవుని సింహాసనము

ఎదుట ఉండి రాత్రింబగళ్లు[31] ఆయన ఆలయములో ఆయనను సేవించుచున్నారు"[32] (15ఎ వ.).

పరలోకం తరచుగా పామరులుండే స్థలమైయున్నట్టు చిత్రింపబడుతుంది. అక్కడ చేతులు ముడుచుకొని తేలికైన తెల్లని మేఘాల మీద తెల్లటి గంజిపెట్టిన వస్త్రాలతో నిరంతరం ఉండి పోవడమని తలంచుతారు. అది చికాకు పెట్టేదిగా ఉందా? పరలోకము పనితో కూడిన స్థలమైయుంది – అక్కడ మనం ఆయనను ఆరాధిస్తూ, సేవించుతూ ఉంటాం (22:3 కూడ చూడు).[33]

ఒక రోజు, Merle Hunter రానున్న ఆదివారం కొరకు కమ్యూనియన్ ట్రేస్ శుద్ధి చేస్తుండగా, ఆమె ప్రీచర్‌తో యిలా అంది, "నేను పరలోకానికి వెళ్లినప్పుడు, శుద్ధి చేయ బడవలసింది ఏదైనా ఉంటుందని నిరీక్షిస్తున్నాను!"[34] (దేవుని స్తుతించడం తప్ప) మనం ఖచ్చితంగా ఏమి చేస్తామో చెప్పలేం, అయితే యిది మాత్రం మనకు తెలుసు: మనం బిజీగా ఉంటాం, మనం సంతోషంగా ఉంటాం! Rudyard Kipling యిలా రాశాడు,

> భూమియొక్క చివరి పటం పెయింట్ చేసినప్పుడు, మరియు ట్యూబులు
>     త్రిప్పబడి యెండిపోయాయి,
> అతి ప్రాచీనమైన రంగు మాసిపోయి,
>     అతి చిన్న విమర్శకుడు చనిపోయినప్పుడు
> మనం విశ్రమిస్తాం, మరియు, నమ్మిక, మనకు అవసరం –
>     ఒకటో రెండో ఈ ఆన్ల కొరకు పడియుందాం,
> మంచి పనివారందరి యజమాని
>     మనకు క్రొత్త పని పెట్టేంతవరకు.
>
> యజమాని మాత్రమే మనలను శ్లాఘిస్తారు,
>     యజమాని మాత్రమే నిందిస్తారు;
> ఎవడు డబ్బుకు పని చేయడు,
>     ఎవడును ఘనతకు పని చేయడు,
> ..........................................
> పని చేయడంలో ఆనందం కొరకే, మరియు ప్రతి ఒక్కడు,
>     తన వేరైన స్టార్‌లో,
> వస్తువులున్నట్టే చూచి వాటిని
>     దేవుని కొరకు గీస్తాడు![35]

**భద్రముగా ఉంచుటలోని ధన్యత (15బి, 16, 17సి వచనాలు)**

"సింహాసనాసీనుడైనవాడు తానే తన గుడారము వారి మీద కప్పును"[36] అని యోహాను గుర్తించి కొనసాగించాడు (15బి వ.). దేవుడు "తన గుడారమును [లేక దేరాను]" కప్పును అనే అలంకారం – ఆయన తన ప్రజలను కాపాడి వారికొరకు విచారిస్తాడని గుప్తం చేయబడింది. "తన ప్రసన్నతతో వారికి ఆశ్రయమిచ్చును" అని RSV అంటుంది.

తరువాత, యోహాను ఫలితాన్ని తెలిపాడు: "వారికి ఇకమీదట ఆకలియైనను దాహమైనను ఉండదు, సూర్యుని యెండయైనను ఏ వడగాలియైనను వారికి

తగులదు" (16 వ.).[37] మానవ "ఆత్మ సంబంధమైన వాంఛలకు ఆయనే కడపటి సంతృప్తియై ఉన్నాడు."[38] జీవిత పోరాటాలు అంతరిస్తాయి!

అటు తరువాత అతడు "బైబిల్లోని అత్యంత సున్నితమైన ప్రతిపాదనను చేస్తాడు":[39] "దేవుడే వారి కన్నులనుండి ప్రతి బాష్పబిందువును తుడిచివేయును"[40] (17సి వ.). దుఃఖ సంబంధమైన ప్రతి కన్నీటి బిందువును, నష్ట సంబంధమైన ప్రతి కన్నీటి బిందువును, నిరాశ సంబంధమైన ప్రతి కన్నీటి బిందువును, బాధకు సంబంధించిన ప్రతి కన్నీటి బిందువును దేవుడు తుడిచివేస్తాడు.

"ఈ అధ్యాయం యొక్క ముగింపు వచనాన్ని కన్నీరు లేకుండ" పద్య రచయితయైన Robert Burnsను గూర్చి చెప్పబడింది.[41] William Barclay యిలా రాశాడు, "ఏడ్చుచుండు యింటిలోను, మరణ సమయంలోను ఈ లేఖనమునందు ఆదరణ కనుగొన్న ప్రజలను లెక్కించుట అసాధ్యము."[42]

**పై విచారణ యొక్క ధన్యత (17ఎ, బి వ.)**

"ఏలయనగా సింహాసన మధ్యమందుండు గొఱ్ఱెపిల్ల వారికి కాపరియై"[43] ఉంటారని దృఢపరచుచు ముగింపుకు చేరుకుంటుంది (17ఎ వ.; యోహాను 10:11 చూడు). గొఱ్ఱెపిల్ల కాపరి యొక్క పాత్రను వహించడం అనే సింబాలిజం మనకు వింతగా తోయవచ్చు,[44] గొఱ్ఱెల అవసరత గొఱ్ఱెపిల్ల కంటె యింకా ఎవరికి బాగా తెలుస్తుంది?

కాపరిగా, తన ప్రజల కొరకు యేసు చేసే ఒక కార్యము, "జీవజలముల బుగ్గల యొద్దకు వారిని నడిపించును" (17బి వ.)[45] – "మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజలముల నది దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనమునొద్దనుండి ... బయలు వెడలుచున్నది" (22:1).

"నేటి నా దైనిక విశ్వాస యాత్రకు ఎవరు ప్రభువైయున్నారో అదే ప్రభువు నా ప్రయాణము ముగియునప్పుడు నన్ను కలుసుకొంటారు. గలిలయలోను, యొర్దానులోను యెరూషలేమునొద్ద కఠోరమైన కొండమీద నిలిచిన ప్రభువైన యేసుక్రీస్తే చరిత్ర యొక్క సరిహద్దు రేఖ వద్ద నిలుచుండేవారు – వేరెవ్వరు కాదు" అనే భావనతో Earl Palmer ఆదరణను కనుగొన్నాడు.[46] "యేసు నీ చేతిని పట్టుకున్నప్పుడు, ఆయన గట్టిగా పట్టుకుంటాడు. యేసు నిన్ను గట్టిగా పట్టుకున్నప్పుడు, ఆయన నిన్ను జీవితం గుండా నడిపిస్తారు. యేసు నిన్ను ఈ జీవితం గుండా నడిపించారంటే, ఆయన నిన్ను క్షేమంగా యింటికి తెస్తారు" అని Corrie Ten Boom తండ్రి ఆమెకు చెప్పాడట.[47]

## ముగింపు

తాను "వెడలిపోయి క్రీస్తుతో కూడ నుండవలెనన్న" ఆశను పౌలు కనుపరచి ఒకప్పుడు రాశాడు (ఫిలిప్పీయులకు 1:23బి). అది ఎంత మంచిది? ఈ మాత్రం: దేవునితో సన్నిహితంగా వ్యక్తిగతమైన సహవాసం కలిగియుంటాం. భూలోకం యొక్క నీచత్వము మురికి గతించిపోతుంది; మనము తెల్లని వస్త్రములు ధరింపజేయబడతాం. మనము

దేవుని స్తుతించి సేవిస్తాం. ప్రతి అవసరతయు తీర్చబడుతుంది. యేసు మనకు నిత్య సహవాసియై ఉంటారు. దేవుడు మన ప్రతి కన్నీటి బాష్పాన్ని తుడిచివేస్తాడు.

ఆలాటిది నిన్ను పరలోకం పోగోరేదిగా చేయదా? అక్కడనుండే వారు కేవలం "గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు" చేసికొన్నవారు మాత్రమే (7:14బి). ఆ రక్తంచేత నీ పాపములు కడుగబడనట్టయితే, నీవు బాప్తిస్మం పొందాలి (అపొస్తలుల కార్యములు 22:16), అటు తరువాత ఆ రక్తంలో నీ పాపాలు ఎల్లప్పుడు కడుగబడుతూనే ఉండేలా, దేవునితో పాటు నీవు వెలుగులో నడవాలి (1 యోహాను 1:7).

ఇదియు, గత పాఠమును తుఫాను అని చిత్రించడంతో ప్రారంభించాను. తుఫానులో చావక బ్రదికియుండే విధానాన్ని క్రీస్తు బోధించారు: వానలు కురిసి, వరదలు వచ్చి గాలులు విసిరికొట్టినా, ఆయన మాటలు విని వాటి చొప్పున చేయువారు నిలుస్తారు (మత్తయి 7:24–27). నీవు "తుఫానుకు పైగా నిలవాలంటే," నీవు ఆయనకు లోబడాలి – నేడే! పాపక్షమాపణ కొరకు నీవు బాప్తిస్మం పొందక ఉన్నట్టయితే (అపొస్తలుల కార్యములు 2:38; 22:16), దాన్ని త్రోసివేయకు. నీవు నీ క్రైస్తవ నడకకు రావలసి ఉన్నట్టయితే, "ఇదే మిక్కిలి అనుకూల సమయము" (2 కొరింథీయులకు 6:2).

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

తుఫాను అనే ఐడియా ఉపయోగించడం నీకు యిష్టం లేకపోతే, "మరోవైపునుండి చూపు," లేదా "మిగిలిన కథ," లేదా "చిత్రం యొక్క మరోవైపు" అని పేరు పెట్టవచ్చు. మొదటి దృశ్యం (7:1–8) ఒక దృశ్యాన్ని యిస్తుంది (సంఘం సంకటం కొరకు తయారవ్వడం), అయితే రెండవ దృశ్యం (7:9–17) చివరి దృశ్యాన్నిస్తుంది (జయోత్సవంతో ఉన్న సంఘం). "పరలోకములో కన్నీళ్లుండవు" అని మరో పేరు కూడ పెట్టవచ్చు.

వేరైన సంధింపుకు, "పరలోకాన్ని అనుభవించేదెలా": పరలోకము సిద్ధపడిన ప్రజల కొరకు సిద్ధపరచబడిన చోటు (మత్తయి 25:34; యోహాను 14:2; ప్రకటన 21:27), మరియు ప్రకటన 7:9–17 దేనికొరకు సిద్ధపడాలో తెలుపుతుంది: (1) దేవునికి లోబడి సంతోషింప నేర్చుకో (దేవుని సింహాసనము ఎదుట నిలుచుట [ 9 వ. ] ఆయన చిత్తాన్ని జరిగించుటకు సిద్ధముగానున్నదాన్ని సూచిస్తుంది); (2) దేవుని ఆరాధించుటలో సంతోషింప నేర్చుకొనడానికి (10–12 వచనాలు); (3) పవిత్రమైన జీవితం జీవించుటలో సంతోషింప నేర్చుకో (తెల్లని వస్త్రములు; 13, 14 వచనాలు; 19:8ని కూడ చూడు); (4) ప్రభువును సేవించుటలో సంతోషింప నేర్చుకో (15 వ.); (5) పరిశుద్ధుల సహవాసాన్ని అనుభవింప నేర్చుకో (ఈ భాగం మొత్తం). ఈ పేరుతో ఉన్న నా ప్రసంగం "*క్రీస్తు (తిరిగి) వచ్చిన నాడు*" *మరియు ఇతర ప్రసంగాలలో*[48] కన్పిస్తుంది. ఇటీవల నా చదువులో, ఈ పాఠంలో ఉపయోగించగలిగే రెండు కొటేషన్లు తగిలాయి: "తన సామర్థ్యాలను సంపూర్ణంగా పెంపొందించుకోగల విస్తారమైన అవకాశం గలదై సేవ చేయు స్థలము పరలోకమని లేఖనాలు బోధిస్తున్నాయి"[49] "పరలోకంలో పాడని ఎవనిని యోహాను

ఊహించలేకపోయాడు."[50]

7వ అధ్యాయాన్ని ఒకే పాఠంలో నీవు చెప్పగోరితే, "ఇక్కడనుండి నిత్యత్వానికి," "ఇదంతా పరలోకం కూడ," లేక "ముందు, వెనుకలు" యివి వీలైన పేర్లు.

కావాలనుకుంటే, 6, 7 అధ్యాయాలు ఒకే పాఠంలో కవర్ చేయవచ్చు. దీనియంతటిని ఏకంగా కుదిర్చే చర్చనీయాంశం "దేవుని చిత్తం." ఈ రెండు అధ్యాయాలలో దేవుని చిత్తం ఎలా నొక్కి చెప్పబడిందో నీవు చూపనారంభించవచ్చు. కాగల సబ్ పాయింట్స్ (1) దేవుని చిత్తము మరియు హింస (6:1–11); (2) దేవుని చిత్తము మరియు శిక్ష (6:12–17); (3) దేవుని చిత్తము మరియు కాపుదల (7:1–8), (4) దేవుని చిత్తము మరియు స్తుతులు (7:9–17).

"ముద్రలు మరియు ముద్రింపబడినవారు"[51] అని 6, 7 అధ్యాయాలను Warren Wiersbe ఏకం చేసి, (1) దైవికమైన దండన (6:1–8), (2) ప్రత్యుత్తరం (6:9–17), మరియు (3) విమోచన (7:1–17) అని ఫోకస్ చేశాడు.

## సూచనలు

[1]"Church militant" అనే ప్రయోగం, క్రైస్తవుల ఆత్మసంబంధమైన యుద్ధాన్ని సూచించేదే గాని, శరీర సంబంధమైన యుద్ధాన్ని కాదు. [2]Albertus Pieters, *Studies in the Revelation of St. John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954), 125. [3]7:9–13 పరలోకపు వర్ణన అని కొందరు రచయితలు నమ్మరు. ఈ స్థితి యొక్క సంగ్రహం కొరకు చూడు, Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 213. [4]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 171. [5]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 37. [6]"ఏ నరుడును లెక్కింప శక్యము కాని" అని KJV అంటుంది. ఏ నరుడును ఆ సమూహాన్ని లెక్కించలేకపోయినా, దేవుడు లెక్కించగలడు. [7]రెండవ భాగము ఏడు ముద్రలు గల పుస్తకము చుట్టు తిరుగుతుంది (4:1–8:5). ప్రకటన 1వ పుస్తకంలో కన్పించే "మనం జయించాం, దేవునికి స్తోత్రం!" అనే పాఠంలోని అవుట్‌లైన్ను, ఓవర్ వ్యూని చూడు. [8]ఈ ప్రతిపాదనను యోగ్యంగా చేయడానికి "ప్రాథమికంగా" అనే పదం అవసరం – బాప్తిస్మం పొందినప్పుడు ముద్రింపబడినంత మాత్రాన (గత పాఠాన్ని చూడు) ఒకడు "మరణంవరకు నమ్మకంగా" ఉంటాడనే గ్యారంటీ ఏమీ లేదు (2:10). [9]ఈ రెండు గుంపుల మధ్యగల యితర వ్యత్యాసాలు కొన్నిసార్లు సూచింపబడ్డాయి. ఉదాహరణకు, ఒక గుంపు భూమిమీద ఉంది, మరో గుంపు పరలోకమందున్నది అనే తారతమ్యం సాధారణంగా చేయబడింది, కాని ఆ వ్యత్యాసం పాఠంలో మరో చోట కవర్ చేయబడింది. [10]ముద్రింపబడినవారు యోహాను కాలంలో జీవించే క్రైస్తవులకును, గొప్ప సమూహము ప్రకటన రాయబడే సమయానికి ముందుగానే చనిపోయినవారని కొందరు పరిమితి చేస్తారు. దర్శనము వీరిని తప్పకుండా చేర్చుతుంది, కాని ఈ దర్శనం అంతకంటె ఎక్కువ విస్తారమైనది.

[11]విమోచింపబడినవారు లోకమంతటినుండి వచ్చినట్టు ఉపయోగింపబడిన నాలుగు పదాలు సూచిస్తాయి ("నాలుగు" మానవ జాతి అంకె). "ప్రతి వంశము," "భాష," "జనము," మరియు "ప్రజలు" అనే పదముల వివరణ కొరకు ఈ పుస్తకంలో ముందుగా కన్పించే, "యోగ్యమైన గొర్రెపిల్ల" అనే పాఠాన్ని చూడు. [12]"కొంత కాలం వర్ధిల్లిన పట్టణం" యొక్క శిథిలాలు (తరచుగా లోహాల గనులవలన) యిప్పుడు ఎవరును అక్కడ నివసింపరు, భవనాలు కూలిపోయాయి. [13]John Wick Bowman, *The First Christian Drama: The Book of Revelation* (Philadelphia: Westminster Press, 1955), 51. తెల్లని వస్త్రముల మీద యింకా చర్చ కొరకు – "నీకు ప్రశ్నలున్నాయా? దేవునికి జవాబులున్నాయి!" అనే పాఠంలో 6:11 మీద కామెంట్లు చూడు. [14]Earl F. Palmer, *1, 2, 3 John & Revela-*

*tion*, The Communicator's Commentary Series, vol. 12 (Dallas: Word Publishing, 1982), 182. [15]Mounce, 172. [16]రెండు "ఆమేన్"ల మధ్య ఏడు విధముల స్తుతి ఉంచబడింది. [17]దేవునికిచ్చిన ఏడు విధములైన శ్లాఘ్య వాక్యము, 5:12లో గొఱ్ఱెపిల్లకు యిచ్చిన దానివంటిదే. వాడిన పదాల అర్థము, ప్రాధాన్యతలో, 5:12కును, 7:12కును మధ్య మూడు వ్యత్యాసాలున్నాయి: (1) క్రమం వ్యత్యాసంగా ఉంది; (2) 7:12లో "ఐశ్వర్యము" అనేదానికి బదులు "కృతజ్ఞతాస్తుతులు" అని ఉంది; (3) 7:12లో ప్రతిదానికి ముందు డెఫినెట్ ఆర్టికల్ ("the") అనేది ఉంది. కాని 5:12లో అది లేదు. డెఫినెట్ ఆర్టికల్ ప్రాముఖ్యం. [18]Hailey, 207. [19]"యోహాను 7:2, 37–39 చూడు. "ఆ పండుగలోని మహా దినమందు," నీటి ఉత్సాహ దినమున, యేసు "జీవజలమును" గూర్చి మాట్లాడారు (38 వ.). "ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను" అని ఆయన బిగ్గరగా చెప్పారు (37 వ.). [20]13నుండి 17 వచనాలవరకు ప్రశ్నలు జవాబులను ప్రవేశపెట్టి, పరలోకానికి పయనించేవారి దృష్టికి పిలుపునిచ్చే ఉద్రేకము కలిగించు సలహా అది; దేనినే "రుజువు" చేయడానికి అది నొక్క కూడదు. అపొస్తలుడైన యోహాను ఈ గ్రంథం వ్రాయలేదని రుజువు చేయడానికి కొందరు దీనిని ఉపయోగిస్తారు ("జనసమూహములో కొందరినైనా అపొస్తలుడైన యోహాను ఎరిగియుండేవాడే"). ఆ సమూహము క్రైస్తవులు కాదని నిరూపించడానికి దీన్ని కొందరు వాడుకున్నారు. ("ఆ జనసమూహము క్రైస్తవులై యుండినట్టయితే, వారెవరో యోహాను ఎరిగియుండేవాడే") అపొకలిప్టిక్ భాష యొక్క ఉద్రేకం కలిగించే సింబాలిక్ స్వభావాన్ని అలాటి రీజనింగ్ అలక్ష్యం చేస్తుంది.

[21]పెద్దలలో ఒకడు యోహానుకు సంబంధించిన వాస్తవం అల్పమైన సంగతి కావచ్చు. (ఇది యింతకు పూర్వం 5:5లో జరిగింది.) ప్రకటన డ్రామాలో దృశ్యం డిమాండ్ చేసినట్టయితే, ఏ ప్రదర్శకుడైన మాటలాడే పాత్ర వహించవచ్చు. ఈ వాస్తవంలో ఏ ప్రాముఖ్యతయైనా ఉన్నట్టయితే, (రక్షింపబడినవారికి ప్రాతినిధ్యం) పెద్ద విమోచన అనే అంశాన్ని మాట్లాడడానికి యోగ్యత పొందినవాడైయుంటాడు. సంగతులు అవలోకనములో ఉంచుట అనే పాఠంలో ఇరువది నలుగురు పెద్దలను గూర్చిన నోట్సులో చూడు. [22](మనకు తెలిసినంతమట్టుకు) యోహాను ప్రశ్న బిగ్గరగా అడుగనందున, అపొస్తలుడు తన మనస్సులో అడిగిన ప్రశ్నకు, లేదా తన ముఖములో కనుపరచిన ప్రశ్నకు, లేక పెద్దయే ప్రశ్నను ఎదురు చూచినందున "జవాబు" అనే పదం వాడబడింది. [23]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 38. [24]"Lord" *(kurios)* అనే గ్రీకు పదంనుండి దేవునికి మరియు క్రీస్తుకు ప్రత్యేకంగా ఉంచిన గౌరవ పదం, కాని అప్పుడప్పుడు మనుష్యులకు ఉపయోగింపబడింది (మత్తయి 18:25–34; 25:11; 1 పేతురు 3:6 చూడు). [25]దీనిని "who *are* coming out of," అని తర్జుమా చేయవచ్చు. అంత్య తీర్పు దినానికి ముందు ఈ దృశ్యం వస్తున్నట్టు సూచింపబడవచ్చు, మరోవైపు, యిక్కడ భాషాలంకారం వినియోగింపబడినట్టు అనేకులు నమ్ముతారు, భవిష్యత్తును గూర్చి మాట్లాడడానికి వర్తమాన కాలాన్ని ఉపయోగించబడింది. అటు NIV, యిటు RSV ఈ ప్రయోగాన్ని "*have* come out of" అని తర్జుమా చేశాయి. [26]యేసు భూమిమీదికి వచ్చి వెయ్యేండ్లు పాలిస్తాడని చెప్పేవారు, ఈ పాలన జరుగక ముందు భూమిమీద ఏడేండ్లు భయంకరమైన ("శ్రమలు") ఉంటాయని ఆ సమయంలో విశ్వాసులు ఆకాశంలో మహదానందంతో ("The Rapture") పాలుపొందుతారని చెప్పుతారు. [27]D. T. Niles, *As Seeing the Invisible: A Study of the Book of Revelation* (New York: Harper & Brothers, Publishers, 1961), 139. [28]Edward A. McDowell, *The Meaning and Message of the Book of Revelation* (Nashville: Broadman Press, 1951), 99. [29]Quoted by Myer Pearlman in *Windows Into the Future: Devotional Studies in the Book of Revelation* (Springfield, Mo.: Gospel Publishing House, 1941), 77. [30]"వారు" అని రెండవసారి "have made" అని తర్జుమా చేయబడిన గ్రీకు క్రియావాచకపు భాగంగా గ్రహింపబడింది.

[31]ఈ వచనం "రాత్రింబగళ్లు" అన్నందుకు కొందరు అక్కర కనుపరచారు, కారణం "అక్కడ రాత్రి లేనందున" అని 21:25ఎ అంటుంది. (1) రూప చిత్రమే గాని పొందిక ప్రకటన గ్రంథములో ప్రాముఖ్యం కాదని గుర్తు పెట్టుకోవాలి. (2) "రాత్రింబగళ్లు" అనేది "ఆగకుండ సర్వ సమయంలో" చెప్పడానికి ఉపయోగింపబడిన భాషా ప్రయోగమే. [32]"దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదని" 21:22ఎ చెప్పుతూ ఉంటే, ఈ వచనాలు దేవాలయాన్ని గూర్చి మాట్లాడాయని కొందరు అక్కడ కనుపరుస్తారు. (1) మరల రూపచిత్రమే గాని పొందిక ప్రాముఖ్యం కాదు. (2) దేవాలయమనే ఏ కట్టడమూ పరలోకంలో ఉండదు; కాని పరలోకమంతయు దేవుని ఆశ్రయము (దేవాలయము), ఆయనను ఆరాధించు చోటైయుంది. [33]"సేవింతురు" అని తర్జుమా చేయబడిన పదమే NASBలో "ఆరాధన" అని ప్రత్యేకించి బహిరంగ ఆరాధన అనే భావాన్ని సూచించింది. దేవుని సేవలో మనలను మనమే సమర్పించుకొనడాన్ని సూచిస్తుంది (అదే పదం

రోమా 12:1లో సజీవ యాగముగా మీ శరీరములను సమర్పించుడి అనే సందర్భంలో వాడబడింది). [34]ఈ సంఘటన Glen Pace, the preacher for the Judsonia church of Christచే వాడబడింది. పరలోకంలోని పనికి సంబంధించిన యితర ఉదాహరణల కొరకు David Roper, *"The Day Christ Came (Again)" and Other Sermons* (Dallas: Christian Publishing Co., 1965), 182-83 చూడు. [35]Rudyard Kipling, "When Earth's Last Picture Is Painted," *Rudyard Kipling's Verse* (Garden City, N.Y.: Doubleday and Company, 1940), 226. [36] The KJV has "shell dwell among them." దేవుడు పరలోకమందు తన ప్రజల మధ్య నివసిస్తాడు, కాని గ్రీకు మూలంలో అంతకంటె ఎక్కువ గుప్తమైయుంది. ఆయన "తన గుడారమును వారిమీద కప్పును" అని అక్షరార్థం. [37]7:16ను యెషయా 49:10తో పోల్చు. యూదులు చెరనుండి స్వదేశానికి వచ్చారన్న విషయాన్ని చిత్రిస్తుంది. [38]Mounce, 176. [39]Pearlman, 78. [40]7:17ని ని యెషయా 25:8; 66:13తో పోల్చి చూడు.

[41]Baldinger, 38-39. [42]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 36. [43]The KJV has "feed them," but the verb is the word for "to care for as a shepherd" అని ఉంది గాని అంతకంటె ఎక్కువ అందు యిమిడి ఉంది. [44]గొఱ్ఱెపిల్ల గొర్రెలను నడిపించడం ఆది పాఠకులకు వింతగా తోచినట్టు లేదు. ఎక్కువ మందలకు "నడిపించే గొఱ్ఱె ఉంటుంది." పశువుల మందను గూర్చి పరిచయం గలవారు "నడిపించు పశువు" మెడకు గంటను కట్టియుండడం సహజం. [45]మంచి కాపరి తన జనులకు ఏమి చేస్తాడో, కీర్తన. 23; యెషయా 40:11లను చూడు. [46]Palmer, 184. [47]Corrie Ten Boom, *In My Father's House* (Old Tappan, N.J.: Fleming H. Revell Co., 1976), 192. [48]Roper, 175-86. [49]Pearlman, 77. [50]Baldinger, 38.

[51]Warren Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 586-91.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. (7:1–8) ఈ పాఠము యొక్క రచయిత ప్రకారం ముద్రింపబడినదెవరు? లెక్కింపజాలని యొక గొప్ప సమూహము ఎవరు (7:9–17)?
2. మొదటి శతాబ్దములోని క్రైస్తవులకు 7:9–17 యొక్క మొత్తంలోని సందేశమేమని నీ అభిప్రాయం? నేటి క్రైస్తవులకు మొత్తం మీద సందేశమేమని నీ తలంపు?
3. గొప్ప సమూహమును ధరించుకొన్న తెల్లని వస్త్రముల ప్రాముఖ్యత ఏమి?
4. ఖర్జూరపుమట్టల విశేషమేమి?
5. క్రొత్త నిబంధనలో "రక్షణ" అనే పదం ఏ మూడు విధాలుగా వాడబడింది?
6. అనేకమంది వ్యాఖ్యానకర్తల ప్రకారం, 7:9–17లోని అనేక వివరాలు యూదుల ఏ పండుగను సూచిస్తుంది? ఆ పండుగను గూర్చి ప్రతిదాన్ని చదివి, ఆ సమయంలో ఏమి జరిగిందో చర్చించ సిద్ధపడు.
7. "మహా శ్రమ" అని యోహాను కాలపు క్రైస్తవులు చదివితే, ఆ మాటకు వారికేమి అర్థం వస్తుంది?
8. యేసు రక్తములో "మన వస్త్రాలను" ఎలా ఉదుకుకొనగలం?
9. పరలోకము సోమరితనానికి స్థలమా? పరలోకంలో మనం ఏమి చేస్తామని తలంచుతావ్?
10. 7:16, 17ల్లో నీకు బహు ప్రశస్తమైన వాగ్దానం ఏమైయుంటుంది? ఎందుకు?



**సింహాసనము చుట్టునున్న సమూహం (7:9, 10)**